## మీకు తెలుసా ? (పురాణ ప్రశ్నలు ) - by అరుణ బీరకాయల

Back Home

ఈ క్రింది పురాణ సంబంధమైన ప్రశ్నలకి జవాబులు మీకు తెలుసా?

1. నిత్య పూజలలో ప్రతి దేవునికీ ముఖ్యంగా శివుడు, విష్ణు మూర్తి, సూర్య భగవానుడు, గణపతి, అమ్మవారు (శ్రీదేవి) వీరికి అత్యంత ప్రీతి కలిగించేవి ఏవి?
   *శివుడు - అభిషేకం*
   *విష్ణు మూర్తి - అలంకారము*
   *సూర్య భగవానుడు - నమస్కారము*
   *గణపతి - తర్పణము*
   *అమ్మవారు (శ్రీదేవి) - అర్చనము*

2. విష్ణు మూర్తి మొదటి అవతారము ఏది?
   *మత్స్య అవతరము*

3. ఎంత మంది అయినా ప్రయాణం చెయ్యగల రావణాసురుని వాహనము పేరు ఏమి?
   *పుష్పక విమానము*

4. శ్రీశైలం లో శివపార్వతులని ఏ పేర్ల తో పూజిస్తారు?
   *మల్లికార్జునుడు, భ్రమరాంబ*

5. విదురుడు ఒక ముని శాప కారణం గా నూరు సంవత్సరములు శూద్రుని వలే వర్తించవలసి వచ్చింది. నిజానికి ఆయన ఒక మహాజనుడి అవతారము. ఎవరా మహాజనుడు, విదురునికి ఆ శాపం ఇచ్చిన ముని ఎవరు?
   *యమ ధర్మ రాజు, మండూక ముని*

6. ద్రోణాచార్యుడి భార్య (అశ్వత్థామ తల్లి) పేరు ఏమిటి?
   *కృపి*

7. భగవాన శ్రీ కృష్ణుడికి పదహారు వేల పైచిలుకు భార్యలు అంటారు కదా, సరిగ్గా ఆ భార్యల సంఖ్య ఎంత? మరి ఇంత మంది భార్యల తో భగవానుని బిడ్డలు ఎంత మంది?
   *16108 మంది భార్యలు, ప్రతి వక్కరికీ పది మంది చొప్పున 161,080 మంది బిడ్డలు.*

8. వైదీకోపదేశాల ప్రకారం ఏడు విధమైన తల్లులు వున్నారు. ఆ 7 విధాలేవి?
   *జన్మ నిచ్చిన తల్లి*
   *ఆచార్యుని లేక ఆధ్యాత్మిక గురుని పత్ని*
   *రాజు భార్య*
   *బ్రాహ్మణుని భార్య*
   *గోవు*
   *దాది*
   *భూ మాత*

9. గంగా నది భూలోకమున ప్రవహించేటట్లు చేసింది ఎవరు?
   *భగీరథుడు*

10. రాముడు ఏ యుగం కి చెందినవాడు?
    *త్రేతాయుగం*

పై ప్రశ్నలకి జవాబులు

---

మీ సూచనలు, సలహాలు, ప్రశ్నలూ అరుణ బీరకాయల కి తెలియచేయండి.